## క్లుప్తంగా

### దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన ఓటర్ల వివరాలు పరిశీలన



జలంత్రకోటలో వృద్ధ ఓటర్లతో మాట్లాడుతున్న సుదర్శన్‌దొర

కంచిలి: పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన వయోవృద్ధుల స్థితిగతులను ఇచ్ఛాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.సుదర్శనదొర మంగళవారం పరిశీలించారు. జలంత్రకోట, గోకర్ణపురం, బొనమాళి గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల పరిధిలో పరిస్థితిపై ఆరా తీశారు. దీనిపై క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేశారు. అలాగే మండలంలోని సెక్టార్ అధికారులు, బీఎల్‌వోలతో పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.

### పాఠశాలల్లో స్లాస్ సర్వే



మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సర్వేను పరిశీలిస్తున్న అప్పారావు

ఇచ్ఛాపురం: స్టేట్ లెర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే (స్లాస్)తో ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల నైపుణ్యాలను అంచనా వేయవచ్చని ఎంఈవో కె.అప్పారావు అన్నారు. మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 15 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న 481 మంది విద్యార్థులకు మంగళవారం స్లాస్ నిర్వహించారు. ఈ సర్వే తెలుగు, ఇంగ్లిష్, గణితం విభాగాల్లో ఓఎమ్మార్ ద్వారా చేపట్టారు. మున్సిపాలిటీలోని ముత్యాలమ్మపేట, బెల్లుపడ కాలనీ పాఠశాలలను ఎంఈవో సందర్శించి పర్యవేక్షించారు.


### వైభవంగా కుతారి చండీయాత్ర



అమ్మవారి సేవలో పిరియా విజయ

కవిటి: వింధ్యగిరిలో వెలసిన ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం కుతారిచండీ అమ్మవారి యాత్ర మంగళవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా సోమవారం రాత్రి ఒడిశాకు చెందిన రాజవంశీయులు తొలిదీపాన్ని అమ్మవారి సన్నిధిలో వెలగించి యాత్రను లాంఛనంగా ప్రారంభించడం ఆనవాయితీ. అశోకాష్టమి (శ్రీరామనవమిముందురోజు) రోజు కావడంతో యాత్ర ఒడిశా, ఆంధ్రా రాష్ట్రాలకు చెందిన పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, స్థానిక పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

### పునరావాసం కేంద్రం నిర్మాణానికి సాయం



సాయం అందిస్తున్న తిరుమల దంపతులు

కంచిలి: మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం ఆవరణలో దివ్యాంగుల పునరావాస కేంద్రం భవన నిర్మాణానికి సోంపేట పట్టణానికి చెందిన కమల్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్ మల్లా తిరుమల ఆర్థిక సాయాన్ని అందించారు. భవనంలో పూర్తిస్థాయిలో టైల్స్ వర్క్‌ను చేపట్టేందుకు రూ.1.38 లక్షల వరకు తనవంతుగా వెచ్చించడానికి ముందుకొచ్చారు. ఈ మొత్తాన్ని దాత తిరుమల, త్రివేణి దంపతులు చేతులమీదుగా ఫౌండేషన్ నిర్వాహకుడు గుళ్ల రమేష్‌కు మంగళవారం అందజేశారు.

### పర్యావరణాన్ని పరిరక్షించాలి

పలాస: ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలని, అందుకు విద్యార్థులు తమ వంతుగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని డాక్టరు మాదురీ దత్త చెప్పారు. రంగోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ప్రపంచం–మన ఆరోగ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. న్యూఢిల్లీకి చెందిన ద జార్జ్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యాసచన పోటీలు జరిగాయి. అనంతరం ఉద్దానం ప్రాంతంలోని మూత్రపిండాల వ్యాధి గురించి చర్చించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ సరా ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు టి.హేమారావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రవీంద్ర పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం ఆదరించండి

గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాం. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించాం. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి గ్రామస్థాయికి పాలనను చేరువ చేశాం. వీటన్నింటినీ గమనించి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాయకులు కోరారు.

● ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



టెక్కలి: ముఖలింగాపురంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు



కంచిలి: పెద్దశ్రీరాంపురంలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



కోటబొమ్మాళిలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

**సీఎం జగన్‌కు మద్దతివ్వండి**

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి పంచాయతీ, ప్రకాష్‌నగర్‌కాలనీ, 1, 2, 3 వార్డుల్లో టెక్కలి నియోజకవర్గ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనసాగించారన్నారు. మంచిచేసిన ప్రభుత్వానికి మరోసారి మద్దతు పలకాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కె.సంజీవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, ఆర్.మల్లయ్య, దుక్క రామకృష్ణ, కె.శ్రీనివాసరెడ్డి, పేడాడ వెంకటరావు, జి.నాగభూషణరావు, ఎస్.జనార్దన, అల్లు కళ్యాణి, చింతాడ అనిరుద్రుడు, ఎస్.వినోద్, టి.గణపతిరావు, మెట్ట సింహాచలం, దాసరి మోహనరావు ఉన్నారు.

పోటోరైటప్:16టికెఎల్61ఎ: కోటబొమ్మాళిలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్, నాయకులు

**ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి**

టెక్కలి: ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సంక్షేమాన్ని కొనసాగించాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు కోరారు. ముఖలింగాపురం, చిన్నకేదారి, బెండకాయలపేట తదితర గ్రామాల్లో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, సర్పంచ్ బి.రాకేష్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, వైస్ ఎంపీపీ పి.రమేష్, నాయకులు బి.తులసీరావు, కె.చిన్నారావు, కె.జగన్, ఎం.భాస్కర్, జె.చంద్రరావు, ఆర్.మురళీరెడ్డి, బి.భుజంగరావు, బి.రాజేష్, పి.శ్యామలరావు ఉన్నారు.

**రాష్ట్రానికి మంచి భవిష్యత్తు**

కంచిలి: వైఎస్సార్‌సీపీ పాలనతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు అన్నారు. పెద్దశ్రీరాంపురం పంచాయతీ గ్రామాల్లో మండల పార్టీ నేతలు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పిరియా విజయలకు చెరో ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, స్థానిక సర్పంచ్ బల్లెడ సుమన్, కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు, తాండ్ర సురేష్, తలగాన తిరుపతి ఉన్నారు.

సంతబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ శ్రేణులు తోటాడ పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఓటర్లను కోరారు. ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ సునీత, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, నాయకులు ఎం.అప్పారావు, యర్నాగుల రామరాజు, భూషణ్‌రెడ్డి, నక్క భీమారావు, పి.రామకష్ణ, ఎం.నాగభూషణరావు, పి.శ్రీనివారెడ్డి, పి.మేనకేతన్‌రెడ్డి, గొలుసు సవరయ్య, ఎస్.వెంకటేష్, ఎన్ని మన్మథరావు, జె.దశరథ్‌రెడ్డి, అంగ అప్పారావు, టి.రమణారెడ్డి, శ్రీరంగం వీరాస్వామి ఉన్నారు.

కవిటి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. సహలాలపుట్టుగ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేసేందుకు ఓటరులందరూ ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయ, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, దేవరాజ్‌సాహూ, వై.నీలయ్య, ఎన్ని అశోక్, పీఎం తిలక్, సనపల శ్రీనివాస్, ఉప్పాడ శేషయ్య, రవిప్రధాన్, మురళి, కర్రి పొట్టెయ్య, పి.కృష్ణారావు, పులకల శ్రీరాములు ఉన్నారు.

కంచిలి: అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తి కల్గించే జనరంజకమన పరిపాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. పత్రిపుట్టుగ, శమళ్లపుట్టుగ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయల తరఫున ఇంటింటా ప్రచారం చేపట్టారు. స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, సర్పంచ్ బల్లెడ సుమన్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లద్దు కేశవపాత్రో పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని, రానున్న ఎన్నికల్లో ఒక్కసారి శాసన సభ్యురాలిగా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మండపల్లి పంచాయతీలో ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, సర్పంచ్ పిట్ట శశిరేఖ, ఎంపీటీసీ సభ్యులు పిట్ట హేమలత, ఆశి మందాకిని, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, పిట్ట మామయ్యరెడ్డి, ఆశి పురుషోత్తమరెడ్డి, బతకల మోహన్‌దాస్, మద్ది శైలజారెడ్డి, కాళ్ల నారాయణ, కాళ్ల దేవరాజు పాల్గొన్నారు.

**చంద్రబాబు మాటలకు మోసపోవద్దు**

ఇచ్ఛాపురం: ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు చెప్పే మోసపూరిత మాటలకు ప్రజలెవరు మోసపోవద్దని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ కోరారు. పట్టణంలో మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్ గుండా బస్టాండ్ కూడలి మీదుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఉలాల భారతిదివ్య, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, తాడి ఆదిరెడ్డి, ప్రత్తి అన్వేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్, జేసీఎస్ అధ్యక్షులు సాలిన డిల్లి, నాయకులు పిలక సంతు, పరపటి కోటిరెడ్డి, పిలక విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



కవిటి: ప్రచారంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



కంచిలి: పత్రిపుట్టుగలో ప్రచారం చేస్తున్న పిరియా సాయిరాజ్ తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: మండపల్లిలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ



ఇచ్ఛాపురం: ప్రచారం చేస్తున్న పిరియా విజయ

## కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు



టెక్కలి: చాకిపల్లిలో రాజీనామా పత్రాలను అధికారులకు సమర్పిస్తున్న వలంటీర్లు



టెక్కలి: నరసింగపల్లిలో రాజీనామా పత్రాలను అధికారులకు అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: టీడీపీ, జనసేన పార్టీల నాయకులు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. టెక్కలి మండలం చాకిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచ్‌లు వి.తవిటయ్య, ఎం.శంకర్ సమక్షంలో 16 మంది, నరసింగపల్లి సచివాలయం పరిధిలో సర్పంచ్‌లు ఆర్.జయమోహన్, బి.రాకేష్ సమక్షంలో 13 మంది గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా వలంటీర్లు మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ గెలుపు కోసం పనిచేస్తామన్నారు.

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధి 1, 4 గ్రామ సచివాలయాల పరిధికి చెందిన 13 మంది వలంటీర్లు రాజీనామా చేసి పత్రాలను పంచాయతీ ఈవో మల్లేశ్వరరావుకు అందజేశారు. జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు దుప్పల శ్రీను, డి.కుశుడు, వై.అనంతయ్య ఉన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: చినవంక గ్రామ సచివాయానికి చెందిన నలుగురు వలంటీర్లు రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.

కవిటి: బిగొనపపుట్టుగ సచివాలయ పరిధిలో పని చేసి వలంటీర్లు రాజీనామా చేశారు. పత్రాలను కార్యదర్శికి అందించారు. ఈ సందర్భంగా తామంతా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.



వజ్రపుకొత్తూరు రూరల్: రాజీనామా పత్రాన్ని అందిస్తున్న వలంటీర్లు



కవిటి: రాజీనామా పత్రాలు అందుకుంటున్న సచివాలయ సిబ్బంది

## కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా..

కాశీబుగ్గ: ఒడిశా రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబం పలాస ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లోని ఓ జీడి పరిశ్రమలో పని చేసేవారు. అయితే వారిని పనిలో నుంచి తొలగించడంతో రోడ్డున పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన పవన్‌పుత్ర సేవా సంస్థ అండగా నిలిచింది. జగనన్నకాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని వారికి ఆశ్రయం కల్పించారు. అలాగే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను మంగళవారం అందించారు. వారి పిల్లలను ప్రభుత్వ నడుపుతున్న బాలసదనంలో చేర్చుకునేందుకు అధికారులను సంప్రదించారు. కార్యక్రమంలో పవన్‌పుత్రసేవా సంస్థ ప్రతినిధులు కొల్లి ఫాల్గుణరావు, రుంకు తారకేశ్వరరావు, పిట్ట నీలయ్య పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందించిన దాతలు

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



సోంపేట:విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



కాశీబుగ్గ: గ్యాస్ లీక్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సోంపేట: అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సోంపేట అగ్నిమాపక కేంద్రం అధికారి ఎస్.మోహనరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక సంస్కార భారతి కళాశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్లు బి.శ్రీరామమూర్తి, బి.కవిబాబు, ఏవో పాపారావు, అగ్నిమాపక సిబ్బంది డి.భాస్కరరావు, కె.భాస్కరరావు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ సూదికొండ కాలనీలో నివాసం ఉంటున్న జీడి కార్మికులకు వంటగదిలో గ్యాస్ వలన జరిగే అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అవగాహన కల్పించారు. వంట గదిలో గ్యాస్‌లీకై అగ్నిప్రమాదం జరిగితే ఎలా నివారించలో చేసి చూపించారు. అగ్నిమాపక అధికారి బి.సోమేశ్వరరావు, ఫైర్ సిబ్బంది యుగంధర్, శ్రీనివాసరావు, సంతోష్‌కుమార్, చిరంజీవి, గోపాల్ ఉన్నారు.

### ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

టెక్కలి: విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా లక్ష్యాలను ఎంచుకోవాలని విశ్రాంత ప్రిన్సిపాల్ పోలీసు సూచించారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన బీకాం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్‌లో ఉపయోగపడే పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విశ్రాంత ప్రిన్సిపాల్ పోలీసును సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, అధ్యాపకులు కోటేశ్వరరావు, త్రినాథరావు, దుర్యోధనరావు, హేమరాజు, మల్లేశ్వరరావు, సింహాచలం ఉన్నారు.

### నేడు శ్రీరామనవమి ఉత్సవాలు

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న సీతారామాలయం వద్ద బుధవారం శ్రీరామనవమి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగాగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

### పాఠశాలలో కందుకూరి జయంతి వేడుకలు



కందుకూరు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: బాల్య వివాహాల నిర్మూలన కోసం ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త, ఆంధ్రా సమాజ పితామహుడుగా కందుకూరి వీరేశలింగం పంతులు గుర్తింపు తెచ్చుకున్నారని ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొత్తపల్లి సుహాస్‌చంద్ అన్నారు. వీరేశలింగం పంతులు జయంతి వేడుకలను మంగళవారం పాఠశాలలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### నేటినుంచి దామోదరపురంలో క్రికెట్ పోటీలు

టెక్కలి రూరల్: మండలంలోని రావివలస పంచాయతీ పరిధి దామోదరపురం గ్రామంలో బుధవారం నుంచి దామోదరపురం పేరిట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు జరగనున్నాయి. ఈ విషయాన్ని నిర్వాహక కమిటీ ప్రతినిధి సనపల భీమారావు మంగళవారం తెలిపారు. ఏడు రోజులు పాటు 20 జట్లు తలపడతాయని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

## వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

సంతబొమ్మాళి: సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్ గెలుపునకు ప్రతిఒక్కరూ సహకరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. భావనపాడు, మర్రిపాడు, నౌపడ, యామలపేట, కె.లింగూడు, ఆకాశలక్కవరం తదితర పంచాయతీల్లోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులను మంగళవారం కలిశారు. టెక్కలి ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యవతికి వైస్ ఎంపీపీ నక్క చింతామణి, నాయకులు కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని అందించారు. గెలుపే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దామని కోరారు. నాయకులు పేరాడ రమేష్, బి.మోహన్‌రెడ్డి, జె.దశరథ్‌రెడ్డి, అంగ అప్పారావు ఉన్నారు.



పుణ్యవతికి సీఎం జగన్ చిత్ర పటాన్ని అందజేస్తున్న పేరాడ రమేష్ తదితరులు

## వైఎస్సార్‌సీపీలో మాజీ ఎంపీపీ చేరిక

పలాస: పలాస ప్రాంతాన్ని 60 ఏళ్లుగా పరిపాలించిన గౌతు కుటుంబం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, మళ్లీ ఉద్ధరిస్తానంటూ వచ్చిన గౌతు శిరీషాను ఈ ఎన్నికల్లో ఓడించడమే తన లక్ష్యమని పలాస మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు చెప్పారు. సున్నాదేవి గ్రామానికి చెందిన హేమేశ్వరరావుతో పాటు గురుదాసుపురం ఎంపీటీసీ మాజీ సభ్యుడు బత్తిన రూపావతి తదితరులు మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో మంగళవారం తమ అనుచరులతో కలసి టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా హేమేశ్వరరావు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరినట్టు చెప్పారు. కార్యక్రమంలో పలాస జెడ్పీటీసీ సభ్యుడు మచ్చ రత్నాలు, మచ్చ ధనరాజు, నాయకులు పైల చిట్టిబాబు, ఉంగ సాయిక్రిష్ణ, దువ్వాడ రవి, బమ్మిడి దుర్యోధనరావు, బొడ్డు సుధాకర్ ఉన్నారు.



మంత్రి అప్పలరాజు సమక్షంలో పార్టీలో చేరిన హేమేశ్వరరావు తదితరులు

## గిరిజనుల కోసం మాట్లాడే హక్కు శిరీషాకు లేదు

● ఎన్నికల ప్రచారంలో మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: గిరిజనుల కోసం మాట్లాడే హక్కు టీడీపీ నాయకురాలు గౌతు శిరీషాకు లేదని పలాస నియోజకవర్గ వైఎస్సర్‌సీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. అద్దె మైకులా మాట్లాడే అత్యంత పనికిమాలిన ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు అని మండిపడ్డారు. మందస మండలం కొంకడాపుట్టి, బసవసాయి పంచాయతీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కిల్లోయికాలనీ వద్ద మంత్రి మాట్లాడుతూ.. మందస మండలంలో ఏ ప్రాంతం ఏ పంచాయతీ పరిధిలోకి వస్తుంది.. ఎన్ని గ్రామాలు ఉన్నాయి.. ఎలా వెళ్లాలో తాము చెప్పగలమన్నారు. టీడీపీ నాయకురాలికి మాత్రం ఇవేమీ తెలియవన్నారు. ఎన్నికల సమయం వచ్చేసరికి ఎంపీ రామ్మోహన్‌నాయుడును వెనకేసుకొని ఊర్లు మీద పడిపోతారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దయతో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాల రూపంలో లక్ష రూపాయలకు పైగా వివిధ పథకాలు అందాయని అన్నారు. ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేశామని, ప్రతీ గిరిజన కుటుంబానికి ఆర్ఓఎఫ్ పట్టాలు అందించామని మంత్రి పేర్కొన్నారు. గిరిజన గ్రామంలో జనాభాను సైతం లెక్క చేయకుండా తారురోడ్లు వేసి వారి యోగక్షేమాలు చూస్తున్నామన్నారు. అటువంటి గిరిజనుల కోసం మాట్లాడే అర్హత టీడీపీ నాయకులకు లేదన్నారు. వర్షంలోనే ఎన్నికల ప్రచారాన్ని మంత్రి కొనసాగించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యుడు సవర చంద్రమ్మ, పార్టీ మండల అధ్యక్షులు అగ్గన సూర్యం, వైస్ ఎంపీపీ సీరపు ప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జి బృంధావన్, కురాగొడ్, ఎంపీటీసీ సభ్యుడు హరినారాయణ, సవర జయలక్ష్మి, బాబూరావు, రాపాక శేషగిరి, లండ కోదండరావు, దాసరి ప్రసాద్, లండ సారథి పాల్గొన్నారు.



కిల్లోయికాలనీలో మాట్లాడుతున్న డాక్టర్ సీదిరి అప్పలరాజు